# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

## సోదాగర్ సింగ్

## మరియు

## పంజాబ్ రాష్ట్రము మరియు ఇతరులు

## జనవరి 24.01.1997

## (శ్రీ కె. రామస్వామి, శ్రీ జి.టి. నానవతి న్యాయమూర్తులు)

**ప్రభుత్వ సేవ నిబంధనల గూర్చి న్యాయ నియమాలు:**

*పంజాబ్ రహదారులు (గుమాస్తా వర్గీయ) రాష్ట్ర సేవలు తరగతి – III నియమాలు, 1977: నియమాలు 08.09.2022 – నియామకము – న్యాయ సహాయకుడు – నేరుగా తాత్కాలిక ప్రాతిపదిక పై నియామకము – తీర్పు – క్రమమైన నియమాకలు చేస్తే ఈ నియమాకలను ఇక ముందు కొనసాగించలేము – క్రమబద్ధమైన నియామకాలు మూడు నెలలో చేస్తే తప్ప, దరఖాస్తుదారును, మూడు నెలల తరువాత ఎట్టి పరిస్థితులలోను కొనసాగించవద్దని ఆదేశించింది. ఉన్నత న్యాయస్థానము ఈ న్యాయస్థానామి కలుగ చేసుకోవలసిన న్యాయబద్ధమైన ఏ తప్పిదము చేయలేదు.*

**పౌర అప్పీలు న్యాయ పరిధి:**

ప్రత్యేక అనుమతి కొరకు దరఖాస్తు నెం. 20421-22 of 1996 పంజాబ్ మరియు హరియాణ ఉన్నత న్యాయ స్థానము యొక్క C.W.P.No. 1473 of 1996 నాడు వెలువరించిన తీర్పు నుండి , ఈ దరఖాస్తు నివేదించబడింది.

**అప్పిలెంటు తరుపున :**శ్రీ దేవేంద్ర వర్మ ; గిరీష్ శర్మ మరియు నరేష్ బక్షి.

న్యాయస్థానము ఈ క్రింది ఉత్తరువులను జారీ చేసింది.

పంజాబ్ మరియు హరియాణ ఉన్నత న్యాయస్థానము యొక్క అప్పీలు నందు నెం. 191 ఆఫ్ 1996 నందు దాఖలు చేసిన పునర్విచార దరఖాస్తు నందు మే 27 , 1996 నాడు ద్వి సభ్య ధర్మాసనము ప్రకటించిన ఉత్తరువులను సవాలు చేస్తూ ఈ ప్రత్యేక అనుమతి దరఖాస్తులు దాఖలు చేయబడినవి.

ఈ దావాయందలి వాస్తవము ఏమంటే , దరఖాస్తుదారుడు న్యాయ సహాయకుడుగా ప్రతివాది – సంస్థ యందు తాత్కాలిక పద్దతి పై నియామకం చేయబడినారు. పంజాబు రహదారుల (గుమాస్తా శ్రేణి) రాష్ట్ర సేవ నిబంధనలు నందలి వర్గము – III నియమాలు, 1977, నందలి నియమము – 8, ఈ క్రింది విధంగా సూచిస్తుంది.

"8. ఏ వ్యక్తి కూడా , అనుసూచి " B " యొక్క , కాలమ్ 3 నందు సూచించిన విధమైన సరియైన అర్హతలు మరియు అనుభవము , నేరుగా నియమాకాము కొరకు మరియు బదిలీద్వార నియామకము కొరకు, పైన తెలిపిన అనుసూచి యందలి కాలమ్ నెం. 4 చూపబడిన అర్హతలు ఉంటే తప్ప పదోన్నతి ప్రకారము నియమించ కూడదు.

9(1) ఈ సేవలకు ఈ క్రింద తెలుపబడిన పద్దతిని అనుసరించి నియామకాలు జరపాలి .

(a) ★★★★★★★
(b) న్యాయ సహాయకుల విషయంలో ....
(i) నేరుగా నియామకాల ద్వారా ఇరువై శాతం మంది;

(ii) అప్పటికే శాఖలో పనిచేస్తున్న న్యాయ శాస్త్ర పట్ట బద్రుల నుండి మరియు పంజాబ్ రవాణాదారుల శాఖలో పని చేస్తున్న వారి నుండి , వారి యొక్క యోగ్యత మరియు ముందు తరము నుండి వారి నుండే ఎనభై శాతం వరకు లేదా

(iii) ఒక వేళ ఉపనియమాలు ( 1) ( ii) ద్వారా సరియైన అభ్యర్థి లభించినట్లైతే అప్పటికే రాష్ట్ర ప్రభుత్వ లేదా భారత ప్రభుత్వ సేవలో పని చేయుచున్న పని చేయూచున్న అధికారులను , బదిలీ లేదా ఆ కార్యము కొరకై పంపుట ద్వారా;

నియమము 8 ని పరిశీలించినట్లయితే , అన్నీ నియామకాలు షరతులకు లోబడి శాఖలో పని చేయుచున్న న్యాయ శాస్త్ర పట్ట పట్టా బద్రులందరు న్యాయ సహాయకుడిగా పదోన్నతి కొరకు పరిశీలింప బడవలెనని స్పష్ట పరుస్తున్నది. నియమము 9 (1) (b) ఇరువై శాతము న్యాయ సహాయకుల ఉద్యోగాలు, నేరుగా నియమించుటకు కేటాయించవలెనని ప్రతిపాదిస్తున్నది. వాస్తవానికి దరఖాస్తుదారుడు , తాత్కాలిక ప్రాతిపదిక పై , నేరుగా నియమించ వలసిన నిర్ధిష్ట భాగము నందు న్యాయ సహాయకుడిగా నియమింపబడినాడు. ఎప్పుడైనా నేరుగా నియామకాలు జరుపవలసి వచ్చిందో , నేరుగా చేయవలసిన

నియామకాలు జరుపా వలసి వచ్చిందో , అప్పుడు అవసరమైన అర్హతలను పొందుట కొరకు మరియు , దరఖాస్తు దారుకు న్యాయ సహాయకుడిగా తదుపరి పదోన్నతి కల్పించుట కొరకు , దరఖాస్తుదారు కొరకు నియమాలు 8 మరియు 9 నందు విధించిన నియమాలను , రూల్ 22 ను వినియోగించు అధికారము ప్రభుత్వానికి లేదు కాబట్టి క్రమమైన నియామకం జకృపితే తప్ప , దరఖాస్తు దారుడు , న్యాయ సహాయకుడిగా తాత్కాలిక ప్రాతిపదికన నియమింపబడి , అదే విధంగా కొనసాగా లేదన్న , ఉన్నత న్యాయస్థానము యొక్క ద్వి సభ్య ధర్మాసనము యొక్క నిర్ణయము సరియైనదే. కాబట్టి ప్రతివాదులను క్రమమైన నియమాకాలు జరుపవలసినదిగా ఆదేశించడమైనది , ఒక వేళ మూడు మాసములందు క్రమమైన నియామకాలు జరుపనట్లయితే , మూడు నెలల తదుపరి దరఖాస్తుదారుడు , ఆ తదుపరి కొనసాగించుటకు వీలు లేదు. పై పరిస్థితుల దృష్ట్యా , మా అభిప్రాయము నందు , ఉన్నత న్యాయస్థానము శాసనములను వాఖ్యనిచ్చుట యందు కానీ మా యొక్క జోక్యమునకు అవసరమయిన తప్పిదము చేయలేదు. ప్రభుత్వము చట్ట ప్రకారము సరియైన చర్య తీసుకొనుటకు వదిలి వేయబడినది.

ప్రత్యేక అనుమతి కొరకు నివేదించబడిన దరఖాస్తు కొట్టి వేయబడింది.

దరఖాస్తు కొట్టి వేయబడింది.

★★★